
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

గురువారం 3 అక్టోబర్ 2024



గతంలో ఎన్నడూ లేనివిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులను ఈ ఏడాది కష్టనష్టాలు వెంటాడాయి. ఇప్పటికే ప్రకృతి వైపరీత్యాలతో కుదేలైన అన్నదాతలను కొత్తగా వచ్చిన ప్రభుత్వమూ మరింత కుంగదీసింది. గత కేసీఆర్ ప్రభుత్వం కొనసాగించిన రైతుబంధు పంటల పెట్టుబడి సాయాన్ని అందించలేదు. పైగా తాము పెంచి ఇస్తామంటూ గొప్పలు చెప్పిన రూ.15 వేల రైతుభరోసాకు ఎగనామం పెట్టింది. ఒక్కో ఎకరానికి రూ.30 వేల మేర పెట్టుబడి పెట్టి ఉన్న రైతులకు వానకాసం సీజన్ ముగిసినా సాం ఇవ్వకుండా వెన్నుచూపి వెక్కిరించింది. చివరికి రుణమాఫీ కూడా సక్రమంగా పూర్తిచేయకుండా కర్షకులను నట్టేట ముంచింది. ఈ క్రమంలో అన్ని విధాలా గుల్ల అయిన అన్నదాతలకు అప్పులు మరింత పెరిగాయి. పైగా ఇప్పుడు మొదలవుతున్న యాసంగికి కూడా రైతుభరోసా అందుతుందో లేదోనన్న ఆందోళన నెలకొంది. వానకాలానికి పంటల పెట్టుబడి సాయం ఇవ్వని కారణంగా ఒక్క ఖమ్మం జిల్లా రైతులపైనే సుమారు రూ.400 కోట్ల ఆర్థిక భారం పడడం ఆందోళన కలిగించే అంశంగా ఉంది.

# కష్టాల సాగు

- 'పెట్టుబడి' అందక, రుణమాఫీగాక ఆర్థిక భారం
- వానకాలం 'భరోసా' లేక రూ.400 కోట్ల అప్పులు
- ఇటు వెనువెంటనే దెబ్బతీసిన ప్రకృతి వైపరీత్యాలు
- అన్నింటా నలిగి కుదేలైన ఉమ్మడి జిల్లా అన్నదాతలు
- ఒక్కో ఎకరానికి రూ.30 వేల మేర పెట్టుబడి నష్టం
- అయినా రూ.10 వేలే పరిహారం అంటూ ప్రభుత్వ పరిహాసం

3 లో

## స్వాతంత్రతోద్యమంలో

# గాంధీజీ పాత్ర ఎంతో గొప్పది

సత్యము అహింస అనేవి గాంధీ ఆయుధాలు

మహాత్ముని బాటలోపయనించాలి

సూర్యాపేట జిల్లా రియల్ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్అధ్యక్షుడుతెలంగాణసామాజిక ఉద్యమకారుడుపంతంగివీరస్వామి గౌడ్




3 లో

# 48వ డివిజన్లో దయ్యాల వెంకటేశ్వర్లు తంగిళ్ళపల్లి ఉపేందర్ కి ఘన నివాళులర్పించిన తోటరామారావు

ఖమ్మం అక్టోబర్ 2 ప్రజా జ్యోతి: స్థానిక ఖమ్మం నగరంలో 48 వ డివిజన్ పద్మావతి నగర్ ప్రాంతవాసి సారధి నగర వాసి తంగేళ్లపల్లి దేవేందర్.. అను వ్యక్తులు అనారోగ్య కారణాలతో గుండెపోటు వచ్చి మరొకరు మృతి చెందినారు... వారి లిమృతి కి తక్షణ సాయం కొరకు మనసున్న నాయకుడు మాజీ కార్పొరేటర్ తోట రామారావు గారు ఒక్కొక్కరికి 5000/- అందచేసి వారి ఓదార్యాన్ని Palestinian. ఈ సందర్భంగా తోట రామారావు మాట్లాడుతూ ఖమ్మం నగరం సారధి నగర్ లో చనిపోయిన వీరిద్దరూ వరదల కారణంగా ఆలోచించుకుంటూ చనిపోవడం జరిగిందని అన్నారు 48వ డివిజన్లో వరదలు వచ్చిన దగ్గర నుండి సుమారు 10 నుంచి 15 మంది చనిపోవడం జరిగిందని. ఇవి అన్ని మనస్థాపనతోనే జరిగాయని దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలని మాజీ కార్పొరేటర్ తోట రామారావు గారు కోరారు. ముమ్మాటికి ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనని అందువలన ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున నష్టపరిహారం వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా తోట రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో స్థానికులు



మరియు వారి కుటుంబ సభ్యులు శ్రీపతి రాము శ్రీపతి చిరంజీవి,. తంగేళ్లపల్లి రమేష్, ములుగురి యాకుబ్, సిగ కనకరాజు, సింగరపు త్రినాధ్, బత్తిని సందీప్,చిర్ర ఉపేందర్, తవిడబోయిన రవీంద్ర, వంగల వెంకట్ దయ్యాల రాం మల్లేశం సతీష్ కుమార్ నాగేశ్వరరావు గురికేశం దేవర ఎంకన్న మహేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు.

# కూసుమంచి విద్యార్థిని ప్రకృతికి ఎంబీబీఎస్ సీటు



పాలేరు అక్టోబర్ 02 ప్రజా జ్యోతి : కూసుమంచి మండల కేంద్రానికి చెందిన వడ్లమూడి వెంకటేశ్వర్లు, స్వరూప దంపతుల కుమార్తె వడ్లమూడి ప్రకృతికి సోమవారం ప్రకటించిన ఫలితాలలో గాంధీ మెడికల్ కళాశాలలో సీటు లభించింది. చదువులో ముందుండె ప్రకృతి ఆరవ తరగతి నుంచి పదో తరగతి వరకు పాలేరు నవోదయ పాఠశాలలో, ఇంటర్ హైదరాబాద్ శ్రీచైతన్య కళాశాలలో పూర్తి చేసింది. ప్రకృతి తల్లి చావా స్వరూప కూసుమంచి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా, తండ్రి వడ్లమూడి వెంకటేశ్వర్లు కూసుమంచి ఉన్నత పాఠశాలలో సీఆర్పీగా పనిచేస్తున్నారు. సీటు సాదించడం పట్ల ఎంఈవో రాయల వీరస్వామి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

# ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.

ఖమ్మం అక్టోబర్ 2 ప్రజా జ్యోతి : ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఉన్న నాగేశ్వరరావు అన్నారు బుధవారం 43 డివిజన్ శాఖ మహాసభల ప్రారంభ సూచికంగా అరుణ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ మోహన్ రావు ఆవిష్కరించారు జాతీయ కార్యదర్శి చిత్రపటానికి నున్న నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం బుర్రి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన ఆరు గ్యారెంటీలు అమల్లో పేదలకు గృహ నిర్మాణ పథకం వితంతువులు, వృద్ధులు వికలాంగులు పెన్షన్లు పెంపుదల ఊసే లేదన్నారు డబల్ బెడ్ రూమ్ దళిత బంధు ఇతర సంక్షేమ పథకాలు అమలు వైఫల్యం వల్లే కేసీఆర్ ప్రభుత్వం ను. ఎన్నికల్లో ఓడించారని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదలకు ప్రాధాన్య తేవడం లేదని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ప్రజలను కదిలించి పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు 43 డివిజన్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తీర్మానాలు చేసి డివిజన్ అభివృద్ధి కోసం



భవిష్యత్తు పోరాటాలకు మహాసభ నాంది కావాలని ప్రజా పోరాటాల లో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా ఒకటవ శాఖ కార్యదర్శిగా ఆర్ కృష్ణవేణి రెండో శాఖ కార్యదర్శిగా ఎం సురేష్ లను ఎన్నుకోవడం జరిగింది స్థానిక యువ నాయకుడు కడియాల నరసింహారావు సిపిఎం పార్టీలో జాయిన్ కావడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్ ప్రకాష్ సిపిఎం టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ మాజీ కౌన్సిలర్ బుర్రి శోభారాణి, నర్రా రమేష్ ముర్రి వెంకటేశ్వర్లు సిహెచ్ వీరభద్రం రెడ్డి ఎస్ కే చెన్న హుస్సేన్ కృష్ణవేణి కనకదుర్గ కడియాల నరసింహారావు మోహన్రావు ఎస్ కే సి పి తదితరులు పాల్గొన్నారు.

# వయో వృద్ధులు చట్టాల పట్ల అవగాహన కల్గి ఉండాలి.



## మధిర జూనియర్ సివిల్ జడ్జి కార్తీక్ రెడ్డి

మధిర అక్టోబర్ 2 ప్రజా జ్యోతి:వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, మధిర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో నేడు, పారుపల్లి వెంకటేశ్వరరావు గారి అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన అవగాహనా సదస్సు లో మధిర జూనియర్ సివిల్ జడ్జి శ్రీ కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. తెలంగాణా సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్ ఉపాధ్యక్షులు మాధవరపు నాగేశ్వరరావు,తల్లి తండ్రులు %ఉ% వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం గురించి సంక్షిప్తంగా వివరించారు.జడ్జి ప్రసంగిస్తూ, వయోవృద్ధులందరూ, చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండి, తమ హక్కులను సంరక్షించుకుంటూ, ఆనందంగా జీవించాలని కోరారు. సంఘ సభ్యులు వీరభద్రం గారు, ఇతరులు కొందరు, వ్యక్తం చేసిన సమస్యలకు చట్టబద్ధమైన పరిష్కారాలను సూచించి, వారి అనుమానాలను నివృత్తి చేశారు, జడ్జి కార్తీక రెడ్డిగారు. ఈ కార్యక్రమానికి అతిథి గా విచ్చేసి, చట్టాలపట్ల అవగాహన కలిగించుయే గాక, సందేహ నివృత్తి చేసిన గౌరవ జడ్జి గారికి, అధ్యక్షులు పారుపల్లి గారు, కృతజ్ఞతలు తెలిపారు. గత పది సంవత్సరాలుగా సంఘం ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడుతున్న ఉచిత హోమియో వైద్య శిబిరం ను, జడ్జి గారు సందర్శించి, నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘ భాధ్యులు, హ్యూమన్ రైట్స్ సంఘ బాధ్యులు, పేషంట్స్ పాల్గొన్నారు.

# గాంధీ మార్గమే సమాజానికి స్ఫూర్తి.

## డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు

## వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి క్యాంపు కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.

ఖమ్మం అక్టోబర్ 2 ప్రజా జ్యోతి: ఖమ్మం నగరంలోని వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ,పాల్గొని గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ మార్గమే సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుంది అన్నారు.అహింసా శాంతి సత్యమే ధ్యేయంగా గాంధీజీ పనిచేశారని అన్నారు..గాంధీజీ ఆశయాల సాధనకు నేటి సమాజం కృషి చేయాలన్నారు. బాపూజీ ఆదర్శాలు ప్రజలకు ఎప్పుడూ స్ఫూర్తిని ఇస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల



సౌజన్య, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మోక్క శేఖర్ గౌడ్,కార్పోరేటర్లు కమర్తపు మురళి,లకావత్ సైదులు,బచ్చలకూరి నాగరాజు,ముదుముంతల గంగరాజు,జెర్రిపోతుల అంజనీ, బోయిన వేణు,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంప్ కార్యాలయాల్లో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



ఖమ్మం అక్టోబర్ 02 ప్రజా జ్యోతి: తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం, కూసుమంచి క్యాంప్ కార్యాలయాల్లో జాతిపిత మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ఖమ్మంలో జరిగిన వేడుకల్లో క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, నవాబ్ సాహెబ్, ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ సాహెబ్, చల్లా రామకృష్ణ రెడ్డి, కానుగుల రాధాకృష్ణ, ధార్న రాజశేఖర్, చింతమళ్ళ గురుమూర్తి, కరాటే వేణు, దుంపల రవి, తోట ప్రసాద్, విష్ణువర్ధన్ రెడ్డి, విప్లవ్ కుమార్, జంగిపల్లి ప్రసాద్, ప్రభాకర్, తోట సైదులు, దండా సత్యనారాయణ, సమీరా, కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ బాణోతు శ్రీనివాస్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, బజ్జూరి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాజాతిపిత మహాత్మాగాంధీ 156వ జయంతి వేడుకలు.



వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు ఆధ్వర్యంలో నివాళులు అర్పించిన నాయకులు

ఖమ్మం అక్టోబర్ 02 ప్రజా జ్యోతి: ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ 156 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన నాయకులు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ సూతాకని జైపాల్, బొర్రా రాజశేఖర్, పాలేటి నరసింహారావు, పొదిల హరినాథ్, రాంపూడి రోశయ్య, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, సూర్యదేవర శ్రీధర్, చప్పిడి వెంకటేశ్వరరావు, పనీత శ్రీను, కోప్పురావూరి శబరినాథ్, ధర్నా రాజ శేఖర్, కోసూరి శ్రీను, శీలం చంద్రశేఖర్ రెడ్డి, బొర్రా గోవిందరావు, అది ఆనందరావు, తాళ్ళ వసంతరావు, షేక్ రహీమ్ (పండు), బందారు నాగరాజు, షేక్ రహీమ్, దురిశెట్టి నరసింహారావు, పమ్మి వెంకయ్య, తెజవత్ బాలమ్మ, కన్నెగంటి నగేష్, తెజవాత్ రవి, నడిపి, బందారు తిరుపతిరావు, మోసే, పమ్మి వెంకటేశ్వర్లు, రాయాల పుల్లయ్య, వేల్పుల మురళి, కుదురుపక వెంకన్న, ఏదునూరి కోటయ్య, గోగుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్రతోద్యమంలోగాంధీజీ పాత్ర ఎంతో గొప్పది

### సత్యము అహింస అనేవి గాంధీ ఆయుధాలు
### మహాత్ముని బాటలోపయనించాలి
### సూర్యాపేట జిల్లా రియల్ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్అధ్యక్షుడుతెలంగాణసామాజిక ఉద్యమకారుడుపంతంగివీరస్వామి గౌడ్



ఖమ్మం అక్టోబర్ 2 ప్రజా జ్యోతి: బ్రిటిష్ పాలకులను ఈ దేశం నుండి తరిమికొట్టడానికి జరిగిన స్వాతంత్రోద్యమ పోరాటంలో మహాత్మా గాంధీజీ పాత్ర ఎంతో గొప్పదని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు, తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ కొనియాడారు. బుధవారం మహాత్మా గాంధీ 155 వ ,జయంతిని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. అహింసా పద్ధతిలో దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గొప్ప పాత్ర పోషించిన మహోన్నత వ్యక్తి గాంధీజీ అని గుర్తు చేశారు. మహాత్మా గాంధీ లాంటి ఆదర్శమూర్తినీ నేటి తరం యువత స్ఫూర్తిగా తీసుకొని దేశాన్ని సన్మార్గంలో నడిపించేందుకు కృషి చేయాలని కోరారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య సమాజ స్థాపనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలనీ చెప్పుకొచ్చారు గాంధీజీని ఆదర్శంగా తీసుకున్న బదుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వాలు పని చేయాలన్నారు ఈ దేశంలో మనిషి ఉన్నత స్థాయికి ఎదగాలి అంటే చదువు ఒక్కటే మార్గం ఆ చదువు అనేది ప్రతి పేదవాడు (అందేలా) చదువుకునేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత విద్య వైద్యం అనేది ప్రజలకు ఇవ్వాలి అని పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. శాంతి సత్యాగ్రహం అహింసలే ఆయుధాలుగా మహాత్మా గాంధీ భారత స్వరాజ్య సంగ్రామ చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికారు. గాంధీ జీవితం నిరంతరం త్యాగాల బాట. బాపు మార్గాన్ని అనుసరిస్తూ నవభారత నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని ఆకాంక్షించాడు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ జిల్లా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు దేవత్ కిషన్ నాయక్ , జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు , రియల్ ఎస్టేట్ పట్టణ ఉపాధ్యక్షుడు ఖమ్మంపాటి అంజయ్య గౌడ్ పట్టణ కార్యదర్శి అయితే గాని మల్లయ్య గౌడ్ సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్ పట్టేటి కిరణ్ పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న , కార్యదర్శి మంచాల శ్రీనివాస్ పట్టణ కార్యదర్శి బానోత్ జానీ నాయక్, పర్వతం వెంకటేశ్వర్లు, జిల్లి సత్యనారాయణ, నేతి రవీందర్ ,రాపర్తి జానయ్య పె గేపురం నరసయ్య, నీలయ్య సారగండ్లకోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టాల సాగు

కాంగ్రెస్ సర్కారు కారణంగా నాగార్జునసాగర్ నుంచి సాగునీళ్లు రాకపోవడతో ఖమ్మం జిల్లాలోని దాని ఆయకట్టు రైతులు నిరుడు పంటలు వేయలేదు. ధైర్యం చేసి కొందరు రైతులు వేసిన పంటలన్నీ ఎండిపోయాయి. కనీసం తాగునీరు కూడా సరిపడా అందని దుస్థితి. దీంతో వరి దిగుబడులు తగ్గిపోయాయి. ఈ గుణపాఠం కారణంగా ఈ వానకాలంలో సాగుకు దూరంగా ఉందామని ఇక్కడి రైతులు నిర్ణయించుకున్నారు. అయితే సకాలంలో రుతుపవనాలు రావడం, వర్షాలు కురవడం వంటి కారణాలతో ఊరట చెందిన అన్నదాతలు అనతికాలంలోనే మేల్కొని 4.50 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు వేశారు. ఇందులో వరి, పత్తి పంటలే రికార్డుస్థాయిలో 4 లక్షల ఎకరాల్లో ఉన్నాయి. తీరా పెసర పంట చేతికొచ్చే సమయానికి అతి భారీ వర్షాలు కురిశాయి. వరదలు ముంచెత్తాయి. ఫలితంగా వానకాలం పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. పెసర పంట చేతికిరాకుండా పోయింది. జిల్లాలో 70 వేల ఎకరాల్లో పంటలకు నష్టం కలిగిందంటూ ప్రాథమిక సర్వేలో చెప్పిన వ్యవసాయ అధికారులు.. ఆ తరువాతి సర్వేలో కేవలం 27 వేల ఎకరాల్లోనే నష్టమంటూ ప్రభుత్వానికి నివేదిక పంపారు.

### ఒక్కో ఎకరానికి రూ.30 వేల మేర పెట్టుబడి

వానకాలం సీజన్లో ఖమ్మం జిల్లాలో సుమారు 2 లక్షల ఎకరాల్లో వరిసాగు చేపట్టిన రైతులు.. ఒక్కో ఎకరానికి రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు పెట్టుబడి పెట్టారు. రెండో ప్రధాన పంట అయిన పత్తిని మరో 2 లక్షల ఎకరాల్లో సాగుచేస్తూ ఒక్కో ఎకరానికి రూ.35 వేల మేర పెట్టుబడి పెట్టారు. ఇంత పెద్దమొత్తంలో సాగవుతున్న పంటలు దెబ్బతిన్నప్పటికీ కేవలం 27 వేల ఎకరాల్లోనే పంటల దెబ్బతిన్నట్లు ప్రభుత్వం చెబుతోంది. కాగా, ఒక్కో ఎకరానికి రైతులు రూ.30 వేల మేర పెట్టుబడి పెట్టిన రైతులకు ప్రభుత్వం రూ.10 చొప్పున పరిహారమిస్తామంటూ ప్రకటించింది. కేవలం రూ.27 కోట్ల పరిహారం ప్రకటించి చేతులు దులుపుకుంది. దీంతో మిగిలిన నష్టాన్నంతా అన్నదాతలే భరించాల్సి వస్తోంది. దీనికితోడు వరదలు మిగిల్చిన మేటల తొలగింపు భారం కూడా కర్షకులపైనే పడుతోంది. ఈ మేటల తొలగింపు కోసం ఒక్కో ఎకరానికి రూ.50 వేల నుంచి రూ.75 వేల వరకూ ఖర్చయ్యే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. ఇక 33 శాతం పంట నష్టం జరిగితేనే పరిహారమంటూ ప్రభుత్వం ప్రకటించించడంతో ఆ లోపు పంటలు దెబ్బతిన్న రైతులందరూ పూర్తిగా నష్టపోవాల్సి వస్తోంది. వీరు సుమారు 50 వేల మంది వరకూ ఉండే అవకాశముంది.

### 'భద్రాద్రి' అన్నదాత ఆగమాగం

కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసాకు మంగళం పాడడంతో భద్రాద్రి జిల్లా రైతులు ఆగమాగమయ్యారు. ముఖ్యంగా పోడు పట్టాలు పొందిన ఏజెన్సీ రైతులు అష్టకష్టాలు పడ్డారు. జిల్లా రైతులు ఈ వానకాలం సీజన్లో 4,77,538 ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేశారు. అందులో 1,61,731 ఎకరాల్లో వరిబీ 1,98,268 ఎకరాల్లో పత్తిబీ 81,242 ఎకరాల్లో జొన్న పంటలు వేశారు. దీంతో సమయానికి పెట్టుబడి సాయం అందకపోవడంతో అధిక మొత్తంలో అప్పులు తెచ్చుకున్నారు. సీజన్ ముగిసినా సాయం అందకపోవడంతో అప్పులు, వడ్డీలు పెరిగిపోయాయి. దీనికితోడు ప్రకృతి విపత్తులు కూడా అన్నదాతలను వెంటాడడంతో వారు అప్పుల ఊబిలో చిక్కుకుపోయారు. 2023 గణాంకాల ప్రకారం ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వానకాలం సీజన్కు 3.08 లక్షల మంది రైతులకు ఒక్కో ఎకరానికి రూ.5 వేల చొప్పున సుమారుగా రూ.360 కోట్ల రైతుబంధు పంటల పెట్టుబడి సాయాన్ని అందించింది. అయితే తాము ఒక్కో సీజన్కు ఎకరానికి రూ.7500 చొప్పున అందిస్తామంటూ చెప్పిన కాంగ్రెస్ సర్కారు ఈ సీజన్ ముగిసినా ఇవ్వలేదు. దీంతో రైతుభరోసా పేరిట పెంచిన సాయం రూ.400 కోట్ల మేర ఇవ్వాల్సి ఉండగా మొత్తానికే ఎగనామం పెట్టింది. దీంతో ఆ మొత్తమంతా రైతులు అప్పులతో సమకూర్చుకోవడంతో ఆ భారమంతా వారిపైనే పడింది. మరి యాసంగి సీజన్ సంగతిని ఏం చేస్తారో చూడాలి మరి. ఎమ్మెల్యే ఆదిమూలం పై వేసిన సస్పెన్షన్ ఎత్తి వేసి నియోజకవర్గంలో ప్రజా పరిపాలన కొనసాగించే విధానంగా ప్రజల విజ్ఞప్తి మేరకు నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధి చేయుటకు ఎమ్మెల్యే నీ పంపాలని దళిత నాయకులు విన్నవించుకున్నారు.

# ఫ్యూయల్ సెల్ పరిశ్రమల ఏర్పాటుకు జపాన్ కంపెనీలకు ఆహ్వానం

**తోషిబా పరిశ్రమ సందర్శన, పెట్టుబడులకు, ఉమ్మడి భాగస్వామ్యానికి ఆహ్వానం**

**ఇకపై ఆర్టీసీ లో అన్ని ఎలక్ట్రిక్ వాహనాలే !**

**ప్రజా రవాణాలో జపాన్ బుల్లెట్ ట్రైన్స్ ప్రపంచానికే ఆదర్శం.**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్కమల్లు**

**జపాన్ దేశంలో రెండోరోజు బిజీ బిజీగా గడిపిన భట్టి**



ఖమ్మం అక్టోబర్ 2 ప్రజా జ్యోతి: జపాన్ దేశంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు బుధవారం నాడు తోషిబా ప్రధాన కార్యాలయం మరియు పరిశ్రమల సందర్శన, ఫ్యూయల్ సెల్ విభాగాలఏర్పాటు, తదితర అంశాలపై సమావేశాలతో బిజీ బిజీగా గడిపారు. ఉదయం 8 గంటలకు ఆయన టోక్యో నగరం నుండి బయలుదేరి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రముఖ బహుళ జాతి ఎలక్ట్రానిక్ ఎలక్ట్రికల్ ఉత్పత్తుల దిగ్గజ కంపెనీ తోషిబా వారి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు ఆయనతో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి శ్రీ రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ శ్రీ ఎన్.బలరామ్, భారత రాయబార కార్యాలయ అధికారులు బన్సల్ శ్రీమతి దేవజాని సందర్శనలో పాల్గొన్నారు.

తోషిబా ఎనర్జీ సిస్టమ్స్ అండ్ సొల్యూషన్స్ ఉన్నతాధికారి శ్రీ హిరోషి కనేట, వైస్ ప్రెసిడెంట్ శ్రీ షిగే రిజో కవహర, శ్రీ కనేట తదితర ఉన్నతాధికారులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి, అధికారులకు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తోషిబా ఉత్పత్తుల సేవలను వారు వివరించారు. ప్రధానంగా ఎలక్ట్రానిక్ వస్తువుల ఉత్పత్తి కంపెనీ అయిన తోషిబా ఇప్పుడు పర్యావరణహిత సోలార్ ఉత్పత్తులలో అగ్రగామిగా ఉందని వివరించారు. ముఖ్యంగా, సోలార్ విద్యుత్తులో వినియోగించే ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ తయారీ, ఫ్యూయల్ సెల్ ,బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీ, శక్తివంతమైన జనరేటర్లు, జీరో కార్బన్ ఎమిషన్ టెక్నాలజీలను వృద్ధి చేశామని సంబంధిత వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ తెలంగాణలో పెద్ద ఎత్తున సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నామని, దీనికి ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ కూడా పెద్ద సంఖ్యలో కావలసి ఉందని, అలాగే రానున్న కాలంలో ఫ్యూచర్ సిటీలో ఫ్యూయల్ సెల్ టెక్నాలజీ వినియోగం ఎక్కువగా ఉంటుంది కనుక రాష్ట్రంలో సంబంధిత యూనిట్ లను ఉమ్మడి భాగస్వామ్యంతో ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని కోరారు. విద్యుత్ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించే ఆధునిక జనరేటర్లు, విద్యుత్ పొదుపు మరియు నిల్వ ఉత్పత్తులు, విద్యుత్ వాహనాల బ్యాటరీలు, సంబంధిత సేవలు తెలంగాణలో అవసరమై ఉన్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పెట్టుబడులతో తరలి రావాలని ఆయన సూచించారు. తెలంగాణను ఎలక్ట్రానిక్ హబ్ గా మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఫ్యూచర్ సిటీలో గ్రీన్ ఎలక్ట్రికల్ వెహికల్స్ కి అగ్రస్థానం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆర్టీసీ బస్సులు అన్నీ ఎలక్ట్రిక్ వాహనాలుగా రూపుదిద్దాలని భావిస్తున్నామని, ఈ నేపథ్యంలో తోషిబా సేవలు అవసరమవుతాయన్నారు. అలాగే సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా బొగ్గుతో పాటు లిథియం వంటి ఇతర ఖనిజ తవ్వకాల లోనికి ప్రవేశించనున్నదని, లిథియం బ్యాటరీల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న తోషిబా సింగరేణితో కలిసి ముందుకు పోవచ్చని సూచించారు.

### తోషిబా ఉత్పత్తుల కేంద్ర సందర్శన

ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు సమీపంలోని తోషిబా ఫ్యూయల్ సెల్ తయారీ యూనిట్ ను సందర్శించారు. న్యూక్లియర్ పవర్, థర్మల్ పవర్ ఉత్పత్తిలో వినియోగించే టర్బైన్లు, జనరేటర్ల తయారీ యూనిట్ ని పరిశీలించారు. ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్, ఇతర బ్యాటరీల తయారీ విధానాన్ని పరిశీలించారు.

### తెలంగాణలో తోషిబాను మరింతగా విస్తరిస్తాం.

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచన మేరకు తోషిబా అధికారులు స్పందిస్తూ భారతదేశంలో కేవలం మూడు రాష్ట్రాల్లో మాత్రమే తాము తమ యూనిట్లను ప్రారంభించామని, దీనిలో తెలంగాణ ప్రముఖమైందన్నారు. తెలంగాణ రాష్ట్రం పరిశ్రమల స్థాపనకు, వ్యాపార విస్తరణకు ఎంతో అనుకూలంగా ఉన్నందున స్వయంగా కానీ రాష్ట్ర ప్రభుత్వంతో ఉమ్మడి భాగస్వామ్యంతో కానీ ఇక్కడ తమ పరిశ్రమలను విస్తరించేందుకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుత ఈవీ వెహికల్స్ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింతగా పెంచుతామని, ప్లాంట్ విస్తరణకు ప్రయత్నిస్తామని తోషిబా అధికారులు తెలిపారు.అనంతరం భట్టి విక్రమార్క మల్లు ఇతర అధికారుల బృందం సాయంత్రం నాలుగు గంటలకు బుల్లెట్ ట్రైన్ ద్వారా అక్కడికి సుమారు 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒసాకా పట్టణానికి బయలుదేరింది. అక్కడ ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ పానాసోనిక్ ప్రధాన కార్యాలయాన్ని, పరిశ్రమల్ని సందర్శించనున్నారు.

### ప్రజా రవాణాలో జపాన్ బుల్లెట్ ట్రైన్ ప్రపంచానికే ఆదర్శం

ప్రజా రవాణా వ్యవస్థలో జపాన్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని శ్రీ భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. టోక్యో నగరం నుంచి ఆయన బుల్లెట్ ట్రైన్ లో మధ్యాహ్నం ఒసాకా పట్టణానికి బయలుదేరారు. 700 కిలోమీటర్ల పొడవైన ఈ రైలుమార్గాన్ని కేవలం కేవలం 2 గంటల 20 నిమిషాలలో బుల్లెట్ ట్రైన్ ద్వారా చేరుకున్నారు. ప్రయాణం ఎంతో సౌకర్యవంతంగా సాగిందని, ట్రైన్ లో సౌకర్యాలు ఎంతో బాగున్నాయని ఈ తరహా రవాణా వ్యవస్థను తెలంగాణలో కూడా అభివృద్ధి పరచడానికి పూనుకోవాలని రైల్వే శాఖను కోరనున్నట్లు భట్టి పేర్కొన్నారు.

## మహాత్మ గాంధీ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం..

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

రాజన్న సిరిసిల్ల : జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ చిత్రపటానికి పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా ఎస్పీ అనంతరం ఎస్పీ మాట్లాడుతూ. సత్యం, అహింస సత్యాగ్రహం అనే మూడు ఆయుధాలతో బ్రిటిష్ వారిపై పోరాటం చేసి దేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన గొప్ప యోధుడు గాంధీ ఆయన సూచించిన శాంతి, అహింస, సత్యం మార్గంలో ముందుకు సాగుతూ ఆయన నమ్మిన సిద్ధాంతాలను విలువలను నిబద్ధతతో ఆచరిస్తూ గాంధీ కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తం చేయాలన్నారు. నేటి యువతరం గాంధీ జీవన మార్గాన్ని అనుసరిస్తూ దేశ అభివృద్ధి కోసం నిస్వార్థంగా సేవలు అందించాలని కోరారు. గాంధీ లాంటి గొప్ప నాయకున్నీ ఆదర్శంగా తీసుకుని కష్టపడే తత్వం అలవర్చుకోవాలని ప్రజలకు సేవ చేయాలని తెలిపారు.

## నివాళులు అర్పించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

రాజన్న సిరిసిల్ల : స్వాతంత్ర్య సమర యోధుడు, జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాల యాల సము దాయంలో మహాత్మగాంధీ జయంతి వేడుకలు నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఉన్నతాధికారులు జాతిపిత చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిరిసిల్ల లోని గాంధీ చౌక్ లో ఉన్న మహాత్మగాంధీ విగ్రహానికి కలెక్టర్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఇక్కడ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు